


# తాళ్ళపాకవారి పదములు

## శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ

౨౪

అన్నమయ్యగారి రచన: (సంపు ౨; ప.ర౨)

శంకరాభరణం-చతురశ్రరూపక తాళం

[పల్లవి]

(౧) సరిగమగా రిగరి। సా,, సని। సా, ని సగరి రి, గ। సా, రిగా గరిపమగర
అందు కే పర గ య్యా నా హా నా

(౨) సరి గాపమ మగ రిగమ గరి। సా,, గరిసని। ధసాని సరిరిసరిగగరి। గసరిగమగ
కందు కే వర గ య్యా నా హా
గరిపమగరి
నా

(3) సరిగామప గమరి। ,, సస। సనిసరిరిసరిగగరిగమ। ధప పమ మగ పమ మగ గరి
కందు కే వర గ య్యా నా హా నా

(౪) ససరిగ గమధపమ పగరి। సా,, గమ। పధాప ధానీధపామ। గమపధాప సనిపమగరి
కం దు కే వర గ య్యా నా హా నా

(౫) ససమగరిగమ పపపా మపగరి। సా,, మగమప। ధని సని ని సగరిరి సరి। సనిధరి
అం దు కే వర గ య్యా నా హా
సని సధపమగరి (కందుకే)
నా

[అనుపల్లవి]

(౧) సాపమగా మగారి। సాగరిగా
విం దు ల నీ చే త లి వే

(౨) సాపమగా గాపమ గరి। సా, రిగమ రిగా
విం దు ల నీ చే త లి వే

(3) సా, ధ ధప మధ పమగరి। సరిగమ పమ గమ గా
విం దు ల నీ చే త లి వే

(౪) సా ధ ధ ధప సని। సనిదనిపా మధపమగా
విం దు ల ని చే త లి వే

(౫) సా స స సా, ని। సనిధనిపాగమపా। గమ పదాప పధని। పా, మగమధపప మగరి (అందుకే)
విం దు ల నీ చే తలి వే వి చా రిం చ వ య్య

[చరణం]

, గమ పా, ప। ప పా పా మ।, పమపా సనిధా పా। గా, మపా పమ గా మగ
నిగమాంత విదు లెల్ల నీ వుప సులు గా వ గా

, రి గమా పధప పమ గా। రిగమగరి గమపగరిసా।, సస మగరిసపరి। గా,,,,
వెగటుగ నా డెం దు వెద కి రో,

, ధ ధా ధ ధపమగమా। మపధనీప ధనిసాసా।, నిసా గమరి సా స। సనిరిసనిధ నిససా।
జగతి యో గీ శ్వ రులు సరి నీ వు గొ లైత ల

, ప మ పా ధ నీ సా గరి। సా సనిధప మపధని। సా, రి సనిధా పమ। గమపధనిససధపమగరి (అందు)
త గి లిన వే శ ల నె ట్టు ధ్యా న ము చే సి రో

ఇట్లే ఈ క్రింది చరణములు:

(౨) పరమగురువు లెల్ల - పాలు నీవు దొంగిలగ
అరసి నీ మహిమ లే - మని చెప్పిరో!
సురలు నీవు రేపల్లె - జొచ్చి పాటియాడగను
ఇరవై నీ వెంట వెంట - నెట్ల తిరిగిరో! (అందుకే)

(౪) కోరి మును లెల్ల నీవు - గోపాలురతో నాడగ
సారె పొగడి యేమని - చదువుదురో!
ఈ రీతి శ్రీ వేంకటేశ - ఎదుట నీ వుండగాను
నేరిచి నీ దాసు లెల్ల - ని న్నెట్ల మెచ్చిరో! (అందుకే)

**లఘుటీక:** విందులనీచేతలు=ఆనందదాయకములైన నీ పనులు; నిగమాంతవిదులు=వేదాంతాలు చదువుకొన్నవారు; వెగటుగ=మనోవేదనతో; సరి=సరిగా.

**ముద్రితపాఠములు:** నిగమాంతవీథులెల్ల.

## బండి నాగన్న

(11-వ పేజీ తరువాయి)

తన బంధువులెవరైనా అని అనుకునుంటాగా అని నా ఊహానం.

"ఏమోయ్, బండి ఆపావేం? అల్లా మారిపోయావేం?"

"లేదండి...దయుంచి మీ పేరు చెప్తారూ?" అన్నాడు.

"దీనికేనా... . బాపూ" అన్నాను. "బాపూ"...అని ఉచ్చరించి మరింతఆశ్చర్యంగా చూచాడు.

మీ నాన్నగారి పేరు. ?.....రామానందం గారు. వెంటనే అతని కళ్లు గిర్రుమన్నాయి. రెండు వెడినీటి బిందువులు జారాయ్ కంట్లనుండి. ఎందుకో నాకూ దుఃఖం వచ్చింది. అతడు నా రెండు చేతులూ పట్టుకొని గుఃఖిస్తూ, బాపూ, నేను నాగన్న నన్నాడు. నాగన్న కళ కొంత అతనిలోయున్నా పూర్తైన మార్పు రావడము వల్ల నిర్ధారణ చేసుకోలేక పోయాను. అమ్మ, నాన్న, చిట్టి క్షేమములు వెన్వెంటనే అడిగేవాడు. అమ్మ, నాన్న అతనిని పూర్తిగా మఱచి యుంటారు. పాప పెద్దదయిందా అన్నాడు. నేను తగిన సమాధానము లిస్తూ అతనిని తృప్తిపఱచాను...ఇద్దరమూ బండిలో బయలుదేరాము. ఏం నాగన్న...రాంనగరు వదలిపెట్టి ఏడకు పోయావు...ఇక్కడ బండి తోలుతున్నావు? అని అడిగాను తెలుసుకుందామని. నాగన్న తన గాథా నిలా చెప్పసాగాడు:

"బాపూ.. మా అమ్మ చనిపోడంతో నాకు మతి పోయినట్లయింది. ఆధారంగా ఉన్న అమ్మే పోగా నిరాధారుణ్ణయ్యాను. బ్రతుకుపై నాశాశ పోయింది. మరల తమ యింటికి కూడ రా బుద్ధి పుట్టలేదు. అంతే. యుద్ధంలో సిపాయిగా చేరాను. మొదట నన్ను నాగపురములో ఉంచారు. తర్వాత జబ్బల్పూర్ నన్ను మార్చారు. అక్కడనుంచే యిప్పుడు డిస్చార్జి చేయబడింది. చాల సరదాగ ఉండేద బాపూ.. కాని చాల దినాలవఱకు బెంగగా నుండేది. మీరంతా జ్ఞప్తికి వచ్చేవారు. చాల దుఃఖించేవాడిని.

"5 సం॥ల పాటు యుద్ధంలోనే ఉండిపోయాను. విడుదల చేశారు. మాజీ సైనికులకు భూము లిస్తామని ప్రకటించింది ప్రభుత్వం. నేను పెట్టిన పిటీషనుఫలితంగా 5 ఎకరాల సవటకొండ్రె యిచ్చారు. అదీ మరమ్మతుచేసి పండిద్దామని గంపెడాశ పెట్టుకు న్నాను. కాని మొన్ననే లాగేసుకుంది ప్రభుత్వం. ఆస అడియాస అయ్యింది. మా వూరి జమీందారు గార్కి అయ్యిందా భూమి 5 ఎకరాలు. రాంనగరు వదిలేసి యిచ్చటికి వచ్చేశాను. ఇదిగో ఆఫీసరుగార్కి బండి తోలుకుంటూ బ్రతుకుతున్నా. హాయిగా ఉంటోంది." లేమిగలవారికి ఎంత గలిగితే అంతే సంతృప్తి ఆ తృప్తి కలిమి గలవారి కుండదు.

"కాని భూములిచ్చి మరలాలాక్కడములో ప్రభుత్వం మాపట్ల ద్రోహంగానే ప్రవర్తించిందని చెప్పాలి."

నాగన్న అలా చెప్పేస్తుంటే నా కాశ్చర్యం వేసింది. అతడంత చక్కని పదాలతో స్పష్టమైన భాషలో వాగ్వివాదపోటీలో మా "బడుగు"లా ఉరిమేస్తుంటే నాగన్న చాల జ్ఞానవంతుడయ్యాడనే ఆశ్చర్యం నాలో మరింతగా ఉద్భవించింది.

ప్రభుత్వంపై నాగన్న పూర్తివిశ్వాసాన్ని కోల్పోలేదు. జాతీయప్రభుత్వం మాజీ సైనికులను కని పెట్టుతుందనే పూర్తి నమ్మక మతనిలో ఉంది.

ఇంతలో మాయిల్లు రావడమువల్ల ఆపమన్నాను. ఇంటికి రావలసిందిగా యెంతేనా బ్రతిమాలాను. అతని కిష్టంగా లేదు ఎందుకో. ఏదో చెప్పి బండిని మళ్లించుకు పోయాడు.

ఓరోజున నాకు కనపడ్డాడు. నాకోసరమే వేచి యున్నానని చెప్పాడు. నాగన్న కేమైనా యిద్దామని మనస్సు కల్గింది. జేబులో ఉన్న రూపాయి తీసి యివ్వబోయాను. వద్దు బాపూ, అమ్మగారు యేసరకులో తెమ్మని యిచ్చుంటారు. అది నా కిస్తే యెలా? నేనెంత బ్రతిమాలినా, నా చేయి పట్టుకుని...వద్దు బాపూ అని బ్రతిమాలాడు. అమ్మసంగతి చిన్నప్పటినుండీ వాడికి పూర్తిగా తెలుసు. నిజంగా ఆ రూపాయి అమ్మ

